మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 30-10-2025 | సంపుటి : 14 | సంచిక :143 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 30-10-2025 | Volume :14 | Issue:143 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066




# మొంథా అలజడి









**హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే హైదరాబాద్) :** మొంథా తుపాను తెలంగాణపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వర్షాల ధాటికి రాష్ట్ర తడిసి ముద్దయింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. నగరాల్లో, పట్టణాల్లో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. తాజాగా హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

మొంథా తుఫాను ప్రభావంతో రేపు పలు జిల్లాల్లోని స్కూళ్లకు అధికారులు సెలవు ప్రకటించారు. సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో హాలిడే ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో గురువారం సిద్దిపేట జిల్లాలో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ హైమావతి హాలిడే ప్రకటించారు. ఉమ్మడి కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురవడంతో సెలవు ఇవ్వాలని విద్యార్థులు, పేరెంట్స్ కోరుతున్నారు.కుండపోత వర్షాలకు వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. దీంతో రహదారి చెరువును తలపించింది. ప్రధాన రహదారిపై చేరిన వరదతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఆ రూట్ ని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. తుపాను ప్రభావంతో వరంగల్, హనుమకొండ తడిసి ముద్దయింది. మంగళవారం రాత్రి నుంచి ఇప్పటివరకు 20-25 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది 30-35 సెంటీమీటర్లకు చేరే ఛాన్స్ ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు బయటకు రావొద్దని హెచ్చరించారు.

వరంగల్ జిల్లా కల్లెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది. వరంగల్ నగరంలోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్ ఏరియాలు నీట మునిగాయి. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంచెత్తింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపించడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదా..?

## కేటీఆర్ సంచలన కామెంట్స్..



**హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే హైదరాబాద్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. కులసంఘాలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే ఏమైనా జరగొచ్చని.. మూడేళ్ళ వరకు ఎదురుచూడాల్సిన అవసరం ఉండదని తెలిపారు. కాంగ్రెస్ పైసలు ఇస్తే తీసుకోవాలని.. కానీ ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని కోరారు. కత్తి వాళ్లకు ఇచ్చి.. యుద్ధం తమను చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. కత్తి తమకు ఇవ్వాలని... కాంగ్రెస్‌తో యుద్ధం చేసే బాధ్యత తమది అని స్పష్టం చేశారు. ఎస్సీలు, ఎస్టీలు, ముస్లింలు, మహిళలు, వృద్ధులు అందరూ బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. కోటి మందిని కోటీశ్వరులను చేయడం ఏంటో కానీ.. మహిళలకు ఇస్తామన్నవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భర్త చనిపోతే భార్యకు బాధ ఉండదా..? మాగంటి సునీతపై

2లో

### బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను

## బొంద పెట్టాలి..

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాలని ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. దేశం సురక్షితంగానూ, సుభిక్షంగానూ ఉండాలంటే మోదీ ప్రధానిగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. కృష్ణానగర్ ఏ, బీ బ్లాక్‌లలో బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మంగళవారం ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం కావాలంటే బీజేపీకి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు సోప్‌టాప్ గాళ్లని, వాళ్ల మీద ప్రజలకు విశ్వాసం లేదని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఉపఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య



## మొంథా తుపాన్.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే హైదరాబాద్) :** మొంథా తుపాన్ ప్రభావంతో రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు తుపాన్ ఎఫెక్ట్‌పై సంబంధిత అధికారులతో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వరిధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో అధిక ప్రభావం ఉందని చెప్పారు. రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలన్నారు.వరదలో చిక్కుకుపోయిన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. చెరువులు, రిజర్వాయర్ల వద్ద నీటి స్థాయిపై పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. నీటితో నిండిన రోడ్లు, కాజ్‌వేలపై రాకపోకల నిషేధం విధించాలని చెప్పారు. వర్షం కారణంగా పేరుకుపోయిన పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు సంబంధించి సీఎం పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, విషజ్వరాలు వ్యాపించకుండా తగు చర్యలు త్వరితగతిన తీసుకోవాలన్నారు. వైద్యశాఖ మందులు సిద్ధంగా ఉంచి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని.. ఎక్కడా

2లో

### కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదా..?

# కేటీఆర్ సంచలన కామెంట్స్..

కామెంట్ చేయడానికి మంత్రులకు సిగ్గు ఉండాలంటూ ఫైర్ అయ్యారు. వాళ్ల కుటుంబంలో ఎవరైనా చనిపోతే కాంగ్రెస్ నేతలకు బాధ కలగదా అంటూ నిలదీశారు. కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికే మూడు ఓట్లు ఉన్నాయంటూ వ్యాఖ్యలు చేశారు.ప్రజలు ఎలాగూ ఓటేయరని తెలిసి.. దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే.. వారి ఓటు కూడా ఎవరో ఒకరు వేసేస్తారని తెలిపారు. అది జరగకుండా.. ప్రజలు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని వినతి చేశారు. మున్నూరు కాపులను కేసీఆర్ ఎలా చూసుకున్నారో అందరికీ తెలుసన్నారు. మున్నూరు కాపులకు సముచిత గౌరవం, సముచిత ప్రాధాన్యం ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పుకొచ్చారు. రైతులకు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని మంచి పనులు కేసీఆర్ చేశారని వెల్లడించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కూడా సరిగా ఉండట్లేదని విమర్శించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత ఫ్రీ వాటర్ స్కీం కూడా ఎత్తేస్తారని.. ఒక ఇంటర్వ్యూలో సీఎం రేవంత్ రెడ్డే ఈ విషయాన్ని బయటపెట్టారని తెలిపారు. ఒక్క కొత్త రోడ్డు లేదని.. కొత్త బ్రిడ్జ్ లేదని.. కొత్త బిల్డింగ్ కట్టలేదని విమర్శించారు. కానీ.. కేసీఆర్ కట్టిన బిల్డింగ్‌లను మాత్రం ఓపెన్ చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంటూ బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే జరుగుతుందని బీఆర్ఎస్ ముందే చెప్పిందన్నారు. రేవంత్ .. తన చేతిలో లేని ముచ్చట చెప్తూ.. ఇవ్వాల్సిన వాటి గురించి మాట్లాడరంటూ ఎద్దేవా చేశారు. పార్లమెంట్‌లో బిల్లు పెడితే బీఆర్ఎస్ కూడా మద్దతు ఇస్తుందని చెప్పామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# మొంథా తుపాన్.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సీఎం సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ ను బొంద పెట్టాలి..

పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్‌రెడ్డికి మద్దతుగా వెంగళరావునగర్ డివిజన్‌లోని ఏజీ కాలనీ, లక్ష్మీనగర్ తదితర ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ, గడిచిన రెండు సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వెంగళరావునగర్ కాలనీలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, జవహర్ నగర్‌లో బండారు విజయలక్ష్మి పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎస్.రామచంద్రారెడ్డి, జయశ్రీ, స్థానిక నాయకులు నవీన్, సుప్రియాగౌడ్, శివ, శ్రీకాంత్, సురేష్, కిట్టు పాల్గొన్నారు.

## వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్ లో వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డా.ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బిల్డర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,రేరా నిబంధనలు పాటించి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.బిల్డింగ్ రంగంలో రేరా నిబంధనలు, బిల్డర్ల సమస్యలపై చర్చించారు.ఈ సమావేశంలో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ ప్రేమ్ కుమార్,అధ్యక్షులు బి.లక్ష్మీనారాయణ,గౌరవ అతిథి వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రటరీ కె.వి.ప్రసాద్ రావు,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## భారీవర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి :నక్క సుమన్



**నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్):** రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ధర్మసాగర్ మండలంలో కాలువలు చెరువులు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్లకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడైనా ఇనుప స్తంభాలు పరికరాలు ఉంటే పిల్లలు వాటిని ముట్టుకోకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని తెలిపారుతుఫాను ప్రభావం కారణంగా కురుస్తున్న భారీ వర్షంతో మీ సమీపంలో పంట నష్టాలు కొనుగోలు కేంద్రంలో వడ్లు తడవడం పొంగుతున్న వాగులు వంకలుదాటనీయకపోవడం రోడ్లపై భారీగా నీరు పోవడం కాలనీలకు గాని ఇండ్లలోకి నీరు చేరడం రోడ్డు ప్రమాదాల పై సమాచారాలు ఏమైనా ఉంటేమాకుతెలియజేయవలసిందిగా కోరారు.

# బొమ్మ మోహన్ కృష్ణకు ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డు





**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మదర్ ఫౌండేషన్ ఫౌండర్ మల్లికార్జున రావు నేతృత్వంలో మెగాసిటీ నవ కళావేదిక పేరిట మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94 వ జన్మదినం సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డు 2025 ప్రదానోత్సవ కార్యక్రమం బిర్లా ప్లానెటోరియంలోని భాస్కర ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి,మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి,సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పలు రంగాల్లో సేవ కార్యక్రమాలు నిర్వహించిన వారికి అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా బొమ్మ మోహన్ కృష్ణకు మెట్రిక్స్ ల్యాబ్ లో ఐటీ అడ్మినిస్ట్రేటర్ గా ఉద్యోగం చేస్తూ, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డును ఆదుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ కృష్ణ కుటంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం మోహన్ కృష్ణ మాట్లాడుతూ మెగా సిటీ నవ కళావేదిక అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డు అందించడం సంతోషంగా ఉందని,ఈ ఉత్సహంతో మరిన్నిసేవ కార్యక్రమాలు చేపడతానని ఆయన అన్నారు.

## ఆస్రా ఏడవ జాతీయ సమ్మిట్ నిర్వహణ గురించి చర్చించిన వ్యవస్థాపకులు హబీబ్ సుల్తాన్ అలీ

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** వినియోగదారుల హక్కుల పరిరక్షణ, డిమాండ్ల సాధనలో భాగంగా అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పా న్సబిలిటి అండ్ అవేర్నెస్ (ఆస్రా) 7వ జాతీయ సమ్మిట్ నవంబర్ లో విజయవాడలో నిర్వహించడానికి ఆస్రా కార్యనిర్వహక కమిటీ నిర్ణయించింది. బుధవారం ఆశ్రా వ్యవస్థాపకులు హబీబ్ సుల్తాన్ అలీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ గుప్తా ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించే డిసెంబర్ 6 2025 న జరిగే 7వ జరిగే ప్రణాళిక,విధి విధానాలు రూపొందించారు. ఈ కార్య క్రమ%శీ%లో భాగంగా సంస్థలో చురుకుగా పాల్గోని, సేవలు అందించిన వారికి ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. 2 సంవత్సరాల క్రితం అనిశెట్టి మురళి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ద్వారా మాధవరం అరుణ్‌కుమార్ ఆస్రా లో కార్యనిర్వాహక సభ్యుడు గా చేరి అనతి కాలము లోనే నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడుగా భాధ్యతలు చేపట్టడం అభినందనీయము హనీ సంస్థ స్థాపకులు మరియు సుప్రీం కోర్టు న్యాయవాది హబీబ్ సుల్తాన్ అలీ, తెలంగాణ అధ్యక్షుడు వెంకట్ గుప్తా, వరంగల్ జిల్లా అధ్యక్షుడు అభినందించారు. భవిష్యత్తులో మీరు చేయబోయే సేవ కార్యక్రమాలకు అన్ని విధాలుగా బాధ్యతగా సహకారం అందిస్తానని, మాధవరం అరుణ్‌కుమార్ తెలిపారు.



## జన్మభూమి కాలనీ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :** అల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీ లో డ్రైనేజ్ మరియు సీసీ రోడ్లకు సంబందించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీ లో పర్యటించి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జన్మభూమి కాలనీ లో ఇప్పటికే రోడ్లు, డ్రైనేజ్ మరియు త్రాగునీరు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. కొంతమేర డ్రైనేజ్ మరియు సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని కూడా త్వరలో పూర్తిచేస్తామని అన్నారు. జన్మభూమి కాలనీ కి ఇప్పటికే మూడు వందల మీటర్ల డ్రైనేజి లైన్ శాంక్షన్ అయ్యి ఉంది కాబట్టి వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించి అతిత్వరలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కొన్ని గల్లీలలో నిర్మాణ దశలో ఉన్న భూగర్భ డ్రైనేజీ లైన్ (యు జి డి) నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలియచేసారు. డ్రైనేజీ లైన్స్ నిర్మాణ పనులు పూర్తైయినా తరువాత సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివ, రెహ్మాన్, నాగరాజు, బాలకృష్ణ, రాము, బీముడు,మహేష్, తిరుపతి, రామకృష్ణ, శివ, ప్రవీణ్, పెద్ద రాజు, సోమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 1న జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంత చేయాలి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనగాం జిల్లా ఇన్చార్జి బోడా సునీల్ మాదిగ ఈ సందర్భంగామాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గావాయి మీద జరిగిన దాడని ఖండిస్తున్నాం. ఈ దాడి జరిగిన నేటికి 20 రోజులు అవుతున్న ఇంతవరకు అరెస్టు చేయలేదు. దళితులు ఉన్నంత స్థానంలో కూర్చోవడం కొంతమంది అగ్రకులాలకు గిట్టడం లేదు. అందుకే ఈ దాడికి పాల్పడ్డారు ఇది చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి కాదు యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటాం అని అన్నారు. అన్నిటికన్నా భారత రాజ్యాంగం మీద దాడి జరుగుతుంది ఇలాంటి ఘటన పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఢిల్లీ ప్రభుత్వం రాకేష్ కిషోర్ ను అరెస్టు చేయాలని నవంబర్ 1న హైదరాబాదులో జరిగే దళిత ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు రఘునాథపల్లి మండలంలో అన్ని గ్రామాల నుంచి ప్రజలను చైతన్యం చేసి వాహనాలు ఏర్పాటు చేసుకుని హైదరాబాద్ కు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నరసింహ, మాదిగ విహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్కార్యదర్శి ధరావత్ స్వామి నాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొంగరి రాములు, జోగు రవి ఉప్పల యాకయ్య చింతపరుశరాములు, వినోద్, తదితరులు, పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

గణేశ్‌నగర్, అక్టోబరు 29 పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌ల నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయాన్ని బుధవారం ముట్టడించారు. పోలీసులు వారిని అడ్డుకుని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని విమర్శించారు. ఇప్పటికే ప్రైవేట్ డిగ్రీ, వృత్తి విద్య కళాశాలల యాజమాన్యాలు రెండుసార్లు సమ్మెకు వెళ్లాయన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే విద్యార్థులకు విద్యను దూరం చేయడమేనా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, లేకపోతే రాష్ట్రంలో మంత్రులు ఎమ్మెల్యేలు తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి యోగేష్, బామండ్ల నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విగ్నేష్, వంశీ, విష్ణు, ప్రదీప్, అజయ్, సాయి, నిఖిల్, విగ్నేష్, ప్రశాంత్, ఆకాష్, మురళి, రాజేష్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

# త్యాగమూర్తులను స్మరించుకుందాం పోలీస్ అమరవీరులకు నివాళులర్పిద్దాం

## – ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి నాగరాజు





**ఉప్పల్, అక్టోబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా బుధవారం ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ లు శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, రామంతాపూర్ విద్యార్థుల సమక్షంలో పోలీసులు మన సమాజంలోని శాంతి భద్రతలు నెలకొల్పడంలో ముఖ్యపాత్ర పోషించడమే కాక, సంక్షోభం, విపత్తు లేదా రోజువారీ పనుల్లోనైనా, వారి నిబద్ధత ఎప్పుడూ ఉన్నతంగా ఉంటుందని, ధైర్యం, క్రమశిక్షణ, కరుణ అవసరమైన సవాళ్లను వారు ఎదుర్కొంటారు. ఇతరుల శ్రేయస్సు కోసం తమ ప్రాణాలను సైతం పణంగా విధులు నిర్వహిస్తారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల ఆశయాలను, మన చట్టాలను గౌరవించుట ద్వారా రోడ్డు నియమాలను పాటించుట ద్వారా వారి ఆశయాలను గౌరవించవచ్చునని వాటిని నెరవేర్చవచ్చని తెలియపరుస్తూ విద్యార్థుల సమక్షంలో పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి నాగరాజు, బాభ్య నాయక్, జి. మల్లేష్ , ఎస్సై లు రమేష్ ,మాధవరావు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రజక నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించాలి

## – గ్రేటర్ హైదరాబాద్ బిసి సంఘం ప్రధాన కార్యదర్శి రంజిత్ సింగ్ విజ్ఞప్తి



**ఉప్పల్, అక్టోబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** రజక, నాయి బ్రాహ్మణుల 250 యూనిట్ల ఉచిత కరెంట్ కు సంబంధించిన సబ్సిడీ మీటర్లను తొలగించడంపై ప్రభుత్వం వెంటనే తగిన విధంగా చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ బీసీ ప్రధాన కార్యదర్శి రంజిత్ సింగ్ డిమాండ్ చేశారు. కొన్ని చోట్ల మీటర్లను డిస్కనెక్ట్ చేయడం, మీటర్లు ఉంటే కమర్షియల్ ప్రాపర్టీ ట్యాక్స్ వేస్తామని జిహెచ్ఎంసి అధికారులు నోటీసులిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలయ్యేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేశారు. 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కొనసాగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. 2021 లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని అమలు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ పథకానికి నిధులు మంజూరు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని రజక నాయి బ్రాహ్మణుల విద్యుత్ మీటర్లను కట్ చేస్తున్నారని తెలిపారు. ఈ పథకం అమలు కాకపోవడం పట్ల రజకులు నాయి బ్రాహ్మణులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మూడు సంవత్సరాల నుండి పెద్ద ఎత్తున బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని శ్రీకాంత్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఈ పథకం అమలయ్యేలా చూడాలనిచూడాలని జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు.


# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.అధికారులను అప్రమత్తం చేస్తూ, ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.వర్షాలకు రోడ్లపై ఎక్కడ నీరు నిలువకుండా తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల మీద నుంచి కాల్వల్లోకి వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని విభాగాల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు.సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని తమకు కేటాయించిన కాలనీల్లో పర్యటించి ప్రమాదకార మ్యాన్ హోల్స్,నాలాలకు సేఫ్టీ జాలీలు,అనధికార సెల్లార్ గుంతలు,శిథిల భవనాలు,లోతట్టు ప్రాంతాలు మొదలైనవి గుర్తించి ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం ఇచ్చి గుర్తించిన వాటిలో పనులు వెంటనే జరిగేలా చూడాలని సూచించారు.

# అకాల వర్షాలతో నీట మునిగిన పత్తి చేను

## లబోదిబోమంటున్న రైతు




**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన కోపు సుధాకర్ రెడ్డి అనే రైతు ఆరు ఎకరాలు పత్తి చేను వేసినాడు. అకాల వర్షం వల్ల పత్తి పంట నీటా మునిగింది పత్తి చేను నీట మునిగి పత్తి రైతును ఆందోళనకు గురిచేసింది రైతు ఇప్పటివరకు ఎకరానికి 20 నుంచి 30 వేల వరకు పెట్టుబడి పెట్టి పంట చేతికి వస్తుందన్న తరుణంలో అకాల వర్షం పత్తి పంట సాగు చేస్తున్న రైతుకు శాపంగా మారింది. ప్రభుత్వం పత్తి పంట నీట మునిగిన రైతుల వివరాలను సేకరించి.రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని నష్టపోయిన రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.అకాల వర్షం వల్ల రైతులు పంటపై పెట్టిన పెట్టుబడి వస్తదా అని ఆలోచన పడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు రంగంలో దించి నీట మునిగిన పత్తి పంట వివరాలను సేకరించి రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చేయాలని కోరుతున్నారు.



# కారు గుర్తుపై ఓటు వేసి గోపన్న ఆశయాన్ని నిలబెట్టండి : సునీత గోపీనాథ్





**జూబ్లీహిల్స్, అక్టోబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రచారంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత గోపీనాథ్ పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎల్లారెడ్డి గూడ బూతు నెంబర్ 294,295,296 లలో భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాల్సిందిగా సునీత గోపీనాథ్ ఓటు అభ్యర్థన చేస్తూ ప్రచారం కొనసాగించారు. మూడు పర్యాయాలు గోపీనాథ్ ఎమ్మెల్యేగా కొనసాగి చేసిన అభివృద్ధి కార్యక్రమాల్ని ఓటర్లకు సునీత గోపీనాథ్ వివరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ఇంటింటికి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వారితోపాటు ఇన్చార్జీలు మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ సోమాజిగూడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

# బకాయిలు విడుదల చేయాలి

సుభాష్‌నగర్, అక్టోబరు 29 : ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రాన్ని రణరంగంగా మారుస్తామని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ పొన్నం అనిల్‌కుమార్ హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తుందన్నారు. ముఖ్యమంత్రి విద్యాశాఖను తనవద్దే పెట్టుకొని ఎలాంటి సమీక్షలు నిర్వహించకుండా నియంత పాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా స్పందించి బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కో ఆర్డినేటర్ ద్యావ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం బాగుపడలేదన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ రెడ్డవేణి మధు, బండారపు అజయ్‌కుమార్, చుక్కా శ్రీనివాస్, బొంకూరి మోహన్, ఆరె రవి, గంగాధర చందు, నారదాసు వసంత్, వడ్లకొండ పరుశురామ్, రవితేజ, మున్నా, బండ వేణు, ధీరజ్, పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి, ఆవుల తిరుపతి, ఒడ్నాల రాజు పాల్గొన్నారు.



# మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రహమత్ నగర్ డివిజన్లో ప్రచారం చేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి

## – మంత్రి పొంగులేటి సమక్షంలో 200లకు పైగా గంగపుత్ర కుటుంబాలు చేరిక





**జూబ్లీహిల్స్, అక్టోబర్ 29 ( నమస్తే హైదరాబాద్ ):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.ఎవరెన్ని తప్పుడు ప్రచారాలు చేసినా జూబ్లీహిల్స్ లో గెలుపు కాంగ్రెస్ దే అన్నారు. బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెహ్మత్ నగర్ డివిజన్, కార్మిక బస్తీలలో నవీన్ యాదవ్ గెలుపు కోసం విస్తృత ప్రచారంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 200లకు పైగా గంగపుత్ర కుటుంబాలు బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో చేరాయి.

కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ధర్పల్లి రాజశేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొంథా తుఫానుపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన

## పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి సీతక్కమొంథా తుఫాను నేపథ్యంలో తలెత్తే పరిణామాలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో ఆమె మాట్లాడారు.అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, అత్యవసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు మరియు పశువుల కాపరులు తమ పశువులు, పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మత్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయరాదని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరారు పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న నేపథ్యంలో, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు తీర్చాలని సూచించారు తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని మంత్రి సీతక్క కోరారు.

# మడికొండ డంపింగ్ యార్డ్ తొలగించకపోతే అమరణ నిరాహార దీక్ష చేస్తాం

## బిజెపి వరంగల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు దువ్వ నవీన్





**కాజిపేట్ ,అక్టోబర్ 29 (నమస్తే హైదరాబాద్ )** కాజీపేట్ మీడియా పాయింట్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

మరియు బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటి రవి కుమార్ ఆదేశానుసారం బీజేపీ మడికొండ ఆధ్వర్యంలో మడికొండ డంపింగ్యార్డ్ సమస్యపై ఒక ముఖ్యమైన మీడియా సమావేశం నిర్వహించారూ

బీజేపీ వారంగల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు దువ్వ నవీన్ మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మరియు ప్రభుత్వం ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి డంపింగ్యార్డ్‌ను పూర్తిగా తొలగిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఆ హామీ అమలు దిశగా ఎటువంటి చర్యలు కనిపించడం లేదని అన్నారు.మడికొండ డంపింగ్యార్డ్ కారణంగా స్థానిక నివాసులు, విద్యార్థులు, చిన్నారులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. గాలి కాలుష్యం, వ్యర్థాల దహనం, నీటి కాలుష్యం, చర్మవ్యాధులు వంటి సమస్యలు విస్తృతంగా పెరిగాయని తెలిపారు అంతేకాక, బయోమెడికల్ వ్యర్థాలు, కట్టడ వ్యర్థాలు కూడా ఈ యార్డ్‌లో వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తదుపరి,మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఈ సమస్యను అసెంబ్లీలో లేవనెట్టి, ప్రజల కోసం బయోమైనింగ్ యంత్రాలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు ఈ సమస్య పరిష్కారానికి ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపినప్పటికీ, ప్రస్తుతం ఆ యంత్రాలను కూడా నిలిపివేశారు.సుమారు 10 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు 30 ఎకరాల ప్రాంతంలో పేరుకుపోయి ఉన్నాయని చెప్పారు మొదట జనవరిలో ఈ యార్డ్‌ను తరలిస్తామని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇవ్వగా, తరువాత మళ్లీ డిసెంబర్‌కి మార్చారని తెలిపారు.ఇప్పటికీ ఆ పనుల్లో ఎటువంటి పురోగతి లేకపోవడంతో,ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ మరియు వారి ఎమ్మెల్యేలు కేవలం రాజకీయ లాభాల కోసం మాత్రమే వాడుకుంటున్నారని ప్రజల సమస్యను పరిష్కరించే దిశగా ఏ చర్యలు తీసుకోవడంలేదని దువ్వ నవీన్ విమర్శించారు. అదేవిధంగా,కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పటికీ,ఈ మడికొండ డంపింగ్యార్డ్ సమస్యపై ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని, ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా పార్టీలు మారుతూ ప్రజల సమస్యలను పట్టించుకోరని, ఈ డంపింగ్యార్డ్ కారణంగా ధర్మసాగర్, రాంపూర్, ఎల్కుర్తి ప్రాంతాలు కూడా ప్రభావితమవుతున్నాయని చెప్పారు.చాలా సార్లు స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, %జవీనా%,జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌లకు వినతులు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఫలితం లేదన్నారు.డిసెంబర్ లోపల ఈ డంపింగ్యార్డ్ తొలగించకపోతే, బీజేపీ తరపున ఉద్యమం ప్రారంభించి, అమరణ నిరాహార దీక్షకు సిద్ధమవుతామని దువ్వ నవీన్ హెచ్చరించారు ఈ సమావేశంలో 46వ డివిజన్ అధ్యక్షుడు పిట్టల రమేష్ , పొనగొటి వెంకట్ రావు రుత్విక్ రెడ్డి , మండల జనరల్ సెక్రటరీ కుక్కల రాకేష్ బైరీ సతీష్ మండల వైస్ ప్రెసిడెంట్ బండ రాజు , పండుగ రాజ్‌కుమార్ , రొయ్యల సాంబమూర్తి కుమార్ కార్తిక్ , శివకుమార్ , సాయి చరణ్ శరత్ నాని మరియు ఇతర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిక్షం గౌడ్ నుపరామర్శించిన ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల పెల్లి బిక్షం గౌడ్ తల్లి తాళ్ల పెల్లి కనకమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి బుధవారం కుటుంబాన్ని సందర్శించి కనకమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, బిజ్జాల వరప్రసాద్, తన్నీరు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మురుగునీటి శుద్ధి ప్లాంట్ ను నాన్ రెసిడెన్షియల్ జోన్ కి మార్చాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ భాగాయత్ హనుమాన్ ఆలయం వెనుక మంజూరైన ఎస్ టి పి ప్లాంట్ స్థానాన్ని మార్చుమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కాలనీ వాసులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం అందజేశారు .ఉప్పల్ భాగయత్‌లోని హనుమాన్ ఆలయం సమీపంలో హైదరాబాద్‌లోని హెచ్ఎండబ్ల్యూఎస్%ఓ% ఎస్ బి మంజూరు చేసిన మురుగునీటి శుద్ధి కర్మాగారం నిర్మాణంపై కూర్మ నగర్, ఉప్పల్ హిల్స్, లక్ష్మీ నరసింహ నగర్ సమదాన్ సొసైటీ నాలుగు కాలనీయవాసుల నివాసితులు తీవ్రమైన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ ఇక్కడ 1997 నుండి దాదాపు 2,000 కుటుంబాలు నివసిస్తున్నాయని నివాస మండలంలో ఎస్ టి పి ఏర్పాటు వల్ల దుర్వాసన వస్తుందని, బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుందని, గాలి, పర్యావరణ కాలుష్యం సంభవిస్తుందని, తద్వారా నివాసితుల ఆరోగ్యం, శ్రేయస్సుపై ప్రభావం చూపుతుందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, ప్రతిపాదిత ఎస్ టి పి స్థానాన్ని పునఃపరిశీలించి, నివాసితుల అసౌకర్యాన్ని నివారించడానికి వారి ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి దానిని ప్రత్యామ్నాయ నాన్-రెసిడెన్షియల్ ప్రాంతానికి మార్చుమని నేను హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై %ఓ% సీవరేజ్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ తో మాట్లాడు తానని ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

ఈ విషయంలో వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో కాంగ్రెస్ నాయకులు ఉండాలి.

## కాంగ్రెస్ నాయకుడు వస్కుల నాగరాజు.



**నమస్తే హైదరాబాద్ :**గ్రేటర్ వరంగల్, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మరియు46 డివిజన్ ప్రజలందరికీ విజ్ఞప్తి, వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు,మొంథా తుఫాన్ తీవ్ర స్థాయిలో ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపద్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప బయటకి వెళ్లకూడదని

నేడు రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు, తీవ్ర గాలులు, విస్తాయని, వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన నేపద్యంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, నియోజకవర్గ, మరియు డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఏదైనా సమస్య ఏర్పడితే, తక్షణమే అధికారులకు, సమాచారం ఇచ్చి, ప్రజలను అప్రమత్తం చేయువలసిందిగా సాధారణ పరిస్థితులు నెల కొనేవారు, నాయకులు మరియు కార్యకర్తలు అందుబాటులో ఉండవలసిందిగా 46వ డివిజన్ అధ్యక్షులు వస్కుల నాగరాజు ఈ సందర్భంగా కోరారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**నమస్తే హైదరాబాద్):** మొంథ తుఫాన్ ప్రభావంతో జనగామ, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి సంబంధిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్ ద్వారా మాట్లాడి, అన్ని శాఖల అధికారులు తమ తమ ప్రధాన కార్యస్థానాల్లోనే అందుబాటులో ఉండాలని సూచించారు.ఇటీవల ప్రారంభమైన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని, రైతులు మరియు సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలనిఆదేశించారు.పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల్లో వర్షాలు తీవ్రంగా కురుస్తుండటంతో ప్రజల భద్రతపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా తక్కువ ప్రాంతాలు, చెరువులు, వాగులు, డ్రెయిన్లు నిండిపోవడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.ప్రజల ప్రాణాలు అత్యంత విలువైనవి. కాబట్టి అవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రావద్దు. విద్యుత్ తీగలు తెగిపోయిన చోట్ల జాగ్రత్తగా ఉండాలి. పిల్లలను నీటి ప్రదేశాలకు వెళ్లనీయకూడదు, అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజలను హెచ్చరించారు.అలాగే రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, గ్రామపంచాయితీ మరియు ఇరిగేషన్ విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, వర్షాల ప్రభావంతో ఎక్కడైనా చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలిపోతే వెంటనే స్పందించి పరిష్కరించాలి అని సూచించారు..ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత. నేను స్వయంగా పరిస్థితిని సమీక్షిస్తున్నాను. ఎక్కడైనా అత్యవసర సహాయం అవసరమైతే స్థానిక ప్రజాప్రతినిధులు లేదా అధికారులను తక్షణమే సంప్రదించండి, అని ఎమ్మెల్యే తెలిపారు..మొత్తం మీద, వర్షాల సమయంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, అధికారులు పహారా వ్యవస్థను బలోపేతం చేయాలని మరియు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా



ఉండాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పష్టంగా సూచించారు..

# సేవల రంగంలో తెలంగాణ జోష్

సేవల (సర్వీసెస్) రంగంలో తెలంగాణ దూకుడుగా ముందుకు వెళుతోందని నీతి ఆయోగ్ పేర్కొంది. దేశంలో 'రాష్ట్ర స్థూల విలువ జోడింపు (జీఎసవీఏ)'లో సేవల రంగం వాటా 55శాతానికిపైగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని వెల్లడించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), ఫైనాన్స్, వృత్తిపరమైన సేవలు, డిజిటల్ సర్వీసులలో దక్షిణాది రాష్ట్రాల్లోనే తెలంగాణ గణనీయ వృద్ధి సాధిస్తోందని తెలిపింది. 'భారత సేవల రంగం: స్థూల విలువ జోడింపు (జీవీఏ) ధోరణులు, రాష్ట్ర స్థాయి క్రియాశీలత' పేరిట తాజాగా నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదికలో ఈ వివరాలను వెల్లడించింది. సేవా రంగంలో దక్షిణాది రాష్ట్రాలు, మహారాష్ట్ర ముందంజలో ఉన్నాయని తెలిపింది. 2023-24లో తెలంగాణతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రల నుంచే దేశ సేవారంగానికి 40 శాతం వాటా సమకూరిందని వివరించింది.

# వేటపాలెం మండలంలో యానాది కుటుంబాలకు పునరావాసం





**నమస్తే హైదరాబాద్ :** :బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం ు చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని కొనిజేటినగర్ సమీపంలోని కొత్త కాలువ కట్టపై గుడిసెల్లో నివసిస్తున్న యానాది కుటుంబాల పరిస్థితిపై ప్రభుత్వం స్పందించింది. వర్షాలు, తుపానులు, వాతావరణ మార్పుల నేపథ్యంలో ఈ కుటుంబాలు భద్రత లేని పరిస్థితుల్లో ఉన్నాయని గుర్తించిన అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు.

మొత్తం 28 యానాది కుటుంబాలు ు పిల్లలు, పెద్దలు కలిపి 55 మంది సభ్యులను చల్లారెడ్డిపాలెం పంచాయతీ చేనేతపురిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సురక్షిత పునరావాసం కల్పించారు. వారికి తాత్కాలిక నివాసంతో పాటు తాగునీరు, ఆహారం, విద్యుత్, వైద్య సదుపాయాలను కూడా అందించారు.

ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య, %ణూణూ%, వేటపాలెం మండల %వీ=ూ%, ఎంపీడీవో, %ణువీజ% సభ్యుడు కొమరగిరి వెంకట ప్రసాద్, బాపట్ల జిల్లా యానాది గిరిజన యూత్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గంధళ్ళ నరేష్, పంచాయతీ సెక్రటరీలు, %ఎ=ూ%లు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తాత్కాలికంగా పునరావాసం కల్పించడం ద్వారా యానాది కుటుంబాలకు భద్రతతో పాటు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి రావడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ హస్తం యానాదుల భద్రతకు అండగా నిలిచింది ు స్థానికులు అభినందన.

# కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గర్భిణీలు, రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ



**నమస్తే హైదరాబాద్ :** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా రెండేళ్ల నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను కంబాల శ్రీనివాసరావు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదు అనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు, సిబ్బంది పెద్దడా వెంకన్న దొర, దోసపాటి సుబ్బారావు, తటికొండ సురేష్, వీరబాబు, బాబీ తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఆటోనగర్ ఏర్పాటు

**25 సంవత్సరాల కల నెరవేర్చండి**

**నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుని కోరిన ఆటోడ్రైవర్లు**



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో గత 25 సంవత్సరాలుగా ఆటో స్టాండ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లకు శుభవార్త. నియోజకవర్గంలోని ఉప్పలపాడు గ్రామ సమీపంలో ఆటోనగర్ నిర్మాణానికి భూమి సేకరణ చేశారు.. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబును కలిసి, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే ఈ సమస్యను సానుభూతితో విని, త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఆటోనగర్ నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులను కలిసి అనుమతులు పూర్తి చేయించి, నిర్మాణాన్ని త్వరితగతిన ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ చర్యలు డ్రైవర్లలో ఆశలు రేకెత్తించాయి. నగరంలో 500కి పైగా ఆటోలు ప్రయాణికులకు సేవలందిస్తున్నప్పటికీ, స్టాండ్ లేకపోవడంతో రోడ్లపై వాహనాలు ఆపుకుని ట్రాఫిక్ జామ్‌లు, పోలీసులతో ఘర్షణలు, ఆదాయంలో 30-40 శాతం క్షీణత వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. 2018లో ట్రాఫిక్ సమస్యలపై చర్చలు జరిగినా, ఇప్పటివరకు పరిష్కారం లేకపోవడంతో డ్రైవర్లు ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకుని అభ్యర్థన పత్రం సమర్పించారు.గుంటూరు లోని ఆటోనగర్, విజయవాడలోని 1966లో స్థాపించబడిన జవహర్‌లాల్ నెహ్రూ ఆటో నగర్ (ఆసియాలోనే అతిపెద్ద ఆటో హబ్) మోడళ్లను అనుసరించి, నరసరావుపేటలో 5-10 ఎకరాల్లో ఆటోనగర్ ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్యలు 60 శాతం తగ్గుతాయని, డ్రైవర్ల ఆదాయం పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక్కడ పార్కింగ్, మెయింటెనెన్స్ సౌకర్యాలతో పాటు 200కి పైగా ఉద్యోగాలు సృష్టి కావచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ "నరసరావుపేట అభివృద్ధికి ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం కీలకం. గుంటూరు, విజయవాడలాగా ఇక్కడ కూడా ఆటోనగర్‌ను త్వరలో ఏర్పాటు చేస్తాను. జిల్లా కలెక్టర్‌తో చర్చించి, భూమి కేటాయింపు, నిధులు, అనుమతులు పూర్తి చేస్తాను" అని హామీ ఇచ్చారు.

# మొంథా తుఫాన్ ప్రభావం ఉండటం వలన జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి - పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపిఎస్



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు మొంథా తుఫాన్ ప్రభావం వలన నరసరావుపేట రూరల్ పి.ఎస్ పరిధి సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూలు వద్ద రోడ్డు మీద పడిపోయిన చెట్టును క్షణాలలో తొలగించిన నరసరావుపేట రూరల్ పోలీసులు.మంగళవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద చెట్టు మొంథా తుఫాన్ ప్రభావం వలన రోడ్డుకు అడ్డంగా పడిపోవడం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే నరసరావుపేట రూరల్ ఎస్సై %జష్త్ర%. కిషోర్ తమ సిబ్బందితో అక్కడకు చేరుకుని %జీజదీ% సహాయంతో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చెట్టును రోడ్డు మీద నుంచి తొలగించడం జరిగింది. వాహన రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ కార్యక్రమంపై అవగాహన కల్పించిన కంబాల...



**నమస్తే హైదరాబాద్ :** ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి స్వదేశీ వస్తువుల చిహ్నంగా మార్చాలని మరియు స్వదేశీ ఉత్పత్తులను గర్వంగా ఉపయోగించాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు స్వదేశీ వస్తువులు వల్ల కలిగే ఉపయోగాలు, వాటివల్ల మన దేశం ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది. అనే పలు అంశాలపై గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం, దేశీయంగా తయారైన వస్తువుల తయారీదారులకు, వ్యాపారులకు, మరియు వినియోగదారులకు మద్దతు ఇవ్వడం ద్వారా దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. భారతదేశంలో తయారు చేయబడిన వస్తువులను కొనుగోలు చేయడానికి ప్రజలను ప్రోత్సహించడం. దేశ యువత, కార్మికుల కష్టానికి, నైపుణ్యానికి విలువ ఇవ్వడం విదేశీ వస్తువులపై ఆధారపడటాన్ని తగ్గించడం దేశంలోని చిన్న వ్యాపారవేత్తలు, చేతివృత్తులవారిని ఆదుకోవడం దేశీయ ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుందని వివరించారు. కావున ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులు వాడాలని ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు కోరారు. అనంతరం ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ స్టిక్కర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దడా వెంకన్న దొర, పసల గణేష్, దేశాల నరేష్, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తటికొండ సురేష్, తదితరులు పాల్గొన్నారు..

# చీరాలలో పేకాట దాడి - ఆరుగురు అరెస్ట్

**41,250 నగదు సీజ్ చేసిన పోలీసులు**



**నమస్తే హైదరాబాద్ :** చీరాల టౌన్, అక్టోబర్ 28:చీరాల వన్‌టౌన్ పోలీసు పరిధిలో పేకాట దాడి జరిగింది. ఈరోజు (సోమవారం) సాయంత్రం సుమారు 7:30 గంటల సమయంలో వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గారి ఆధ్వర్యంలో, ఎస్‌బీ చీరాల వన్‌టౌన్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో పోలీసులు చీరాల ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న బాల రెసిడెన్స్ (లాడ్జ్) లో అక్రమంగా పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకున్నారు. దాడి సమయంలో వారి వద్ద నుండి ?41,250/- నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాటలో పాల్గొన్న వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.ఇలాంటి అక్రమ జూద కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

# ఆ జిల్లా ప్రజలను వణికిస్తోన్న తుపాను హెచ్చరికలు



**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుపాన్ హెచ్చరికలు అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలను తీవ్రంగా వణికిస్తున్నాయి. 1996 నాటి పెను తుపాన్‌ను గుర్తుచేసుకొని కోనసీమ వాసులు భయాందోళన చెందుతున్న పరిస్థితి. జిల్లాలోని సముద్ర తీరంలో ఉన్న 34 గ్రామాలు సహా కచ్చా ఇల్లు, పూరి గుడిసెల్లో ఉన్నవారిని తుపాన్ పునరావాస కేంద్రాలకు అధికార యంత్రాంగం తరలిస్తోంది. దాదాపు 6 వేల మందిని తరలించేందుకు 120 పునరావాసు కేంద్రాలు ఏర్పాటు చేవారు. అమలాపురం, సఖినేటిపల్లిలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించాయి.ఎక్కడైనా ఘటన జరిగితే 30 నిమిషాల్లో చేరుకునేలా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. కాట్రేనికోన, అల్లవరం, ఉప్పలగుప్తం, ఐ.పోలవరం, మలికిపురం, సఖినేటిపల్లి మండలాల్లో తీర ప్రాంత మత్స్యకారులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్ వద్ద బోట్లను నిలిపివేశారు మత్స్యకారులు. మలికిపురం మండలం కేశనపల్లి తుపాన్ షెల్టర్‌లో మత్స్యకారులంతా ఆశ్రయం పొందుతున్నారు. తుపాన్ సహాయక చర్యలను ప్రత్యేక అధికారి వి.విజయ రామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పునరావస కేంద్రాల్లో ఆహారం తయారీ, వసతి, వైద్యశిబిరం తదితర ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నారు.

# గాజుల పరిశ్రమలో బాల కార్మికులు

**నమస్తే హైదరాబాద్ :** ప్రమాదకర ప్రదేశాల్లో బాల కార్మికులతో పనిచేయిస్తున్న ఇద్దరు గాజుల పరిశ్రమ యజమానులకు రంగారెడ్డి జిల్లా కోర్టు షాక్ ఇచ్చింది. నిందితులకు 14 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ.1,000 జరిమానా విధిస్తూ మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. పోలీసులు, చైల్డ్‌లైన్ అధికారులు 2022 జూన్ 18న బాలాపూర్ పరిధిలోని వెంకటాపూర్ క్రాస్ రోడ్స్‌లో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న గాజుల తయారీ పరిశ్రమపై దాడి చేశా రు. అక్కడ ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న ఐదుగురు బాల కార్మికులను కాపాడి పునరావాస గృహానికి తరలించారు. బాల కార్మికులతో రోజుకు 10గంటలు పనిచేయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కారా?నా యజమానులు మహ్మద్ అతీక్, మహ్మద్ అకీల్‌తో పాటు ఇంటి యజమాని సయ్యద్ పాషాపై కేసులు నమోదు చేశారు. కేసు విచారణలో ఉండగా బాల కార్మికుల తల్లిదండ్రులు బిహార్ నుంచి వచ్చి తమ పిల్లలను తమకు అప్పగించాలంటూ కోర్టులో పిటిషన్ వేసి.. తీసుకెళ్లారు. గాజుల కారా?నా యజమానులతో పాటు బాల కార్మికులు కూడా బిహార్‌కు చెందినవారే. ఈ నేపథ్యంలో బాల కార్మికుల కుటుంబాలతో యజమానులు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో బాల కార్మికులు, వారి తల్లిదండ్రులు విచారణకు హాజరు కావడం లేదు. పోలీసులు, పబ్లిక్ ప్రా సిక్యూటర్లు కలిసి బిహార్‌లోని సంబంధిత జిల్లా కోర్టును ఆశ్రయించారు. ఆ కోర్టు నుంచి బాధితులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యేలా చూశారు. కేసు విచారించిన రంగారెడ్డి జిల్లా 7వ ఏడీజే కోర్టు నిందితులు అతీక్, అకీల్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది.

## అప్రమత్తంగా ఉండండి.. అధైర్యపడకండి -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుపాను ప్రభావంపై కూటమి ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉందని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్య పడవద్దని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ సంస్థలు సంయుక్తంగా ఇచ్చిన నివేదికల ఆధారంగా తుపాను వల్ల సంభవించే నష్టాన్ని ప్రభుత్వం ముందుగానే అంచనా వేసిందని చెప్పారు.రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రోజువారీగా పరిస్థితులను సమీక్షిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా టోల్ ఫ్రీ నంబర్లు జారీ చేసిందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు.మాచర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులను అప్రమత్తం చేశామని, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా నేతృత్వంలో నిరంతర మానిటరింగ్ కొనసాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. తుపానుతో ప్రభావితులైన ప్రజలకు సహాయం అందించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి మండలానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్లను కేటాయించినట్లు చెప్పారు.ప్రజలు ఏ సమయంలోనైనా ఈ నంబర్లకు సంప్రదించి సహాయం పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా అధికారులతో పాటు కూటమి ప్రభుత్వం కార్యకర్తలు కూడా ప్రజా సేవా కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

మండలాల వారీగా కంట్రోల్ రూమ్ నంబర్లు:

- కారంపూడి మండలం %- 70930 04566
- దుర్గి మండలం %- 95732 71041
- రెంటచింతల మండలం %- 99899 91002
- వెల్దుర్తి మండలం %- 63005 02015
- మాచర్ల మండలం %- 63028 17715
- మాచర్ల మున్సిపాలిటీ %- 98499 05838

## పత్తి రైతులకు సర్కార్ శుభవార్త.. రేపటి నుంచే




**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో పత్తి రైతులకు ఏపీ ప్రభుత్వంశుభవార్త చెప్పింది. రేపటి (బుధవారం) నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు రేపటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. 2025-26 సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (వీఏఏ) ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ తర్వాత 'కపాస్ కిసాన్' యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు.స్లాట్ ప్రకారం సీసీఐ నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా (జిన్నింగ్ మిల్లుల ద్వారా) మాత్రమే పత్తిని అమ్ముకోవాలని మంత్రి కోరారు. ఇందు కోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ వీఏఏలు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించాలన్నారు. పత్తి కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

## అంకమ్మ తల్లి రూముల నిర్మాణానికి ఆటంకం లేదు ఆలయ ఈవో కార్తీక్

**నమస్తే హైదరాబాద్ :** శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించే వ్యాపార సముదాయాల శాశ్వత రూముల నిర్మాణానికి ఎటువంటి ఆటంకం లేదనీ ఆలయ నిర్వహణఅధికారి కార్తీక్ తెలిపారు. గత నెల 24వ తేదీన కోర్ట్ ఆర్డర్ వచ్చింది. ఈ కోర్టు ఆర్డర్ ప్రకారం ఆలయ ప్రాంగణం మొత్తం 2.30 సెంట్లు. అందులో 1.52 ఎకరాల లో మాత్రవే నిర్మాణాలు చేపట్టవద్దని కోర్టు చెప్పారు.మిగిలిన0.78 సెంట్లలో నిర్మాణాలను చేసుకోవచ్చని చెప్పారు. ఆలయ ప్రాంగణంలో 0.78 సెంట్లలో మాత్రమే రూముల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. మిగిలిన1.52 ఎకరాల్లో అమ్మవారి తిరునాళ్లలో జరిగే కార్యక్రమాలకోసం ఈ స్థలాన్ని ఉపయోగించుకోవటం జరుగుతుందని తెలిపారు. కఆలయ ప్రాంగణంలో నిర్మించే రూములకు ఎటువంటి ఆటంకం లేదనీ సూచించారు.

## విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి సవిత గారు

ముప్పాళ్ళ మండలం మాదలలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలను మరియు రాజుపాలెం మండల కేంద్రంలో బీసీ వెల్ఫేర్ వసతి గృహాలను తనిఖీలు చేసిన బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు సవిత గారు, పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు గారు శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు

విద్యార్థుల తో కలసి భోజనం చేసిన మంత్రి వర్యులు సవిత గారు శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు గారు...

మొంథా తుఫాన్ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి.. వార్డెన్లు, 24 గంటలు హాస్టళ్లలో ఉండాల్సిందే.

విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలి.. హాస్టళ్ల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.

విద్యార్థుల్లో అనారోగ్య లక్షణాలు తక్షణమే వైద్యం అందించాలి : మంత్రి సవిత

శాశ్వత భవన నిర్మాణాలకు కృషి చేస్తాం....







**నమస్తే హైదరాబాద్ :** సత్తెనపల్లి నియోజకవర్గంలోని రాజుపాలెం కేంద్రంగా బిసి బాలుర వసతి గృహం, మహాత్మ జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహాలకు శాశ్వత భవన నిర్మాణాలకు కృషి చేస్తానని బీసీ వెల్ఫేర్ మంత్రి సవితగారు చెప్పారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలో శిధిలావస్థకు గురైన బీసీ బాలుర వసతి గృహాన్ని ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి సవితగారు వసతి గృహంలోని గదులు లోపలికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మంత్రి గారు మాట్లాడుతూ ఈ వసతి గృహంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని అధికారులను అడిగారు 120 మంది పిల్లలు ఉన్నారని సమాధానం చెప్పడంతో ఎక్కువ మందే ఉన్నారు, వారందరిని సురక్షిత భవనంలోకి తరలించాలని ఆదేశించారు. సురక్షిత భవనమును తీసుకొని పిల్లలందరినీ అందులోకి తరలించాలని చెప్పారు. సంబంధిత శాఖ అధికారి ఈ భవన మరమ్మత్తుల నిమిత్తం రూ 4 లక్షలు పైన నిధులు మంజూరయ్యా అని చెప్పగా ఈ వసతి గృహానికి రూపాయి ఖర్చుపెట్టిన వేస్ట్ అని అన్నారు వెంటనే భవనమును అద్దెకు తీసుకొని పిల్లలను అందులోకి మార్చాలని చెప్పారు నూతన భవన నిర్మాణానికి ఇక్కడ ఎంత స్థలం ఉందని వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ భవనం నిర్మాణం తో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సమీపంలో కేటాయించిన స్థలంలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహాన్ని కూడా నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

చదువుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.... చదువుపైకూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో శిథిలవస్థలో ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని మంత్రి సవిత గారు,స్థానిక శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ తో కలిసి ఆయన పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషికి ఆహారం తర్వాత చదువు ఎంతో అవసరమని చెప్పారు.శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు కోరిన విధంగా బీసీ బాలుర వసతి గృహం మహాత్మ జ్యోతిబా పూలే బాలికల వసతి గృహ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. వసతి గృహాన్ని పరిశీలించడానికి రావడం అభినందనయం... శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు ప్రస్తుతం నెలకొన్న వాతావరణ దృష్ట్యా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు బిసి వసతి గృహాల్లో పరిస్థితి ఎలా ఉందో చూడమని మంత్రి సవిత గారికి చెప్పడంతోనే ఆమె స్వయంగా వచ్చి రాజుపాలెం లో ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించటం అభినందనీయమన్నారు. బీసీ బాలుర వసతి గృహంతో పాటు మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహ నిర్మించేందుకు హామీ ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో వివిధ హొదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పందిళ్ల పల్లిలో రహదారి పై కూలిన మహా వృక్షం - సహాయక చర్యల్లో వేటపాలెం ఎస్సై జనార్ధన్ సిబ్బంది ముందుండి సేవలు








**నమస్తే హైదరాబాద్ :** బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం:పందిళ్ల పల్లి గ్రామంలో రహదారిపై ఆకస్మాత్తుగా ఒక భారీ వృక్షం విరిగి పడటంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో రహదారి పూర్తిగా మూసుకుపోయి వాహన రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే వేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై జనార్ధన్ గారు, ట్రైని ఎస్సై జగ్జీవన్ గారు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని తక్షణమే సహాయక చర్యలు చేపట్టారు. తీవ్ర వర్షం, బలమైన గాలులు కొనసాగుతున్నప్పటికీ ఎస్సై జనార్ధన్ గారు ఎలాంటి భయాన్ని లెక్కచేయకుండా తన సిబ్బందితో కలిసి కష్టపడి చెట్టును తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. గంటలపాటు శ్రమించిన ఫలితంగా రహదారిపై పడిన చెట్టును పూర్తిగా తొలగించి, మార్గాన్ని మళ్లీ సులభంగా రాకపోకలకు అనువుగా మార్చారు. స్థానికులు వేటపాలెం పోలీసు సిబ్బంది చూపిన వేగం, చురుకుదనం పట్ల ప్రశంసలు కురిపించారు. ప్రజల భద్రత కోసం ఎప్పుడైనా ముందుండే వేటపాలెం ఎస్సై జనార్ధన్ గారు మరియు వారి బృందానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాళ్లపాడు కు పెరుగుతున్న వరద ఉధృతి మూడు గేట్లు నీటిని విడుదల



**నమస్తే హైదరాబాద్ :** తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రాళ్లపాడు ప్రాజెక్టులోనికి భారీగా వరద నీరు రావడంతో సోమవారం అర్ధరాత్రి ఒక గేటు ఎత్తి వెయ్యి క్యూసెక్కుల నీటిని మన్నేరుకు విడుదల చేసినట్లు ప్రాజెక్టు డి.ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టులోనికి వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో మరో గేటును కూడా ఎత్తి రెండు గేట్ల ద్వారా రెండువేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు.ఆ సమయంలో ప్రాజెక్టులోనికి మూడువేల క్యూసెక్కులు నీరు వస్తుందని తెలిపారు.నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో మంగళవారం సాయంత్రం మూడో గేటును కూడా ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మన్నేరు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్ట్ లోనికి వరద ఉధృతి ఎక్కువైనప్పుడు నీటిని మన్నేరుకు విడుదల చేస్తామని తెలియజేశారు.

## ఎడతెరపిలేని వర్షాలు.. జనజీవనం అస్తవ్యస్తం

**నమస్తే హైదరాబాద్ ::** మొంథా తుపాను రాష్ట్రాన్ని వణికిస్తోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కుంభవృష్టిగా వర్షాలు పడుతున్నాయి. మొంథా తుపానుతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. భారీ వర్షాలకు డ్యాంలు, నదులు, రిజర్వాయర్లు, వాగులు, వంకలు, కాలువలు నిండుకుండల్లా మారాయి. వర్షాలకు వెయ్యి హెక్టర్లలో వరి, వేరుశెనగ, మినుము, పెసర, కూరగాయల పంటలు నీటమునిగాయి. సముద్రంలో రాకాసి అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. తీరంలో పలు చోట్ల 50 అడుగుల నుంచి 100 అడుగుల మేర సముద్రం ముందుకొచ్చిన పరిస్థితి. మర్రిపాడు మండలం రామానాయుడుపల్లెలో ఈతకెళ్లిన 13 ఏళ్ల బాలుడు మృత్యువాతపడ్డాడు. ఇక వర్షాల నేపథ్యంలో ఈరోజు (మంగళవారం) జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు రద్దు చేశారు. గ్రామాల్లోనే ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ యంత్రాంగంతో కలెక్టర్, ఎస్పీ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. వర్షాలకు వాగులు, వంకలతో పొంగిపొర్లుతుండటంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టారు అధికారులు. ఆయా గ్రామాలకు రేషన్ బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కూడా అందుబాటులో ఉంచారు. అలాగే కండలేరు కింది భాగంలో గ్రామాలను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. కృష్ణపట్నం పోర్టులో 5వ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. కృష్ణపట్నం, జువ్వలదిన్నె హార్బర్‌కు వందలాదిగా పెద్దబోట్లు చేరాయి.

# చెడు వ్యసనాలకు మరియు బెట్టింగులకు అలవాటు పడి రాత్రి పూట ఇంటీలో దొంగతనానికి పాల్పడిన దొంగను అరెస్ట్ చేసిన మార్కాపురం పోలీసులు.







**నమస్తే హైదరాబాద్ :** కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

ముద్దాయి పేరు : షేక్ ఈసు మీరావలి %ం/శీ% మహమ్మద్, 23 సం.లు, ముస్లిం కులం, గానుగపెంట గ్రామము, తర్లుపాడు మండలం, ప్రకాశం జిల్లా

అరెస్ట్ వివరములు: తేది: 27.10.2025 న మధ్యాహ్నం మార్కాపుర%శీ% టౌన్ శివార్లలోని, ఎస్టేట్ %% జంక్షన్ వద్ద.

రికవరీ చేసిన చోరి సొత్తుమొత్తం విలువ సుమారు రూ. 30 లక్షల రూపాయలు

1) బంగారు లాంగ్ చైన్ (నక్లెస్) %-% 50 గ్రాములు,
2) బంగారు చైన్ ౨20 గ్రాములు
3) బంగారు బ్రాస్లెట్ - 14.8 గ్రాములు
4) బంగారు బుట్టలుకమ్మలు, మాటీలు, జాలర్లు %-% 8 జతలు %-%81.9 గ్రాములు
5) బంగారు లాకెట్స్ 32 ౨-35 గ్రాములు
6) బంగారు ఉంగరాలు (15)౨ 69. 7 గ్రాములు.
7) వెండి కాళ్ళ పట్టీలు 487.8 గ్రాములు
8) వెండి వడ్డాణం 216.2 గ్రాములు
9) వెండి కీ చైన్ 29.1 గ్రాములు
10) డ్రోన్ కెమెరా .. 1

నేరము గురించి వివరములు:జిల్లాలో నేరలను నిర్మూలించుటకు మరియు నేరస్తులను గుర్తించుటకు ప్రకాశం జిల్లా %ఖ్రా% శ్రీ వి.హర్ష వర్ధన్ రాజు, సూచనల మేరకు రాత్రి పూట నేరాలు గుర్తించి మరియు దొంగల గురించి ప్రత్యేక నిఘా ఉంచాలనే హెచ్చరికల నేపథ్యంలో %ఖ్రా% , స్వీయ పర్యవేక్షణలో, మార్కాపురం %ాణూూ ఖ%. నాగరాజు , ఆధ్వర్యంలో మార్కాపురం %జ×,్రా%.సుబ్బారావు, సర్కిల్ %ూ×% లకు ఇవ్వబడిన సూచనల మేరకు వారి పరిధిలో ముఖ్యమైన ప్రదేశాలలో కదలికలను గుర్తించుటకు నిఘా నేత్రాలు ఏర్పాటు చేసినారు.

తేది.01.08.2025 న మార్కాపురం టౌన్ లోని సత్యనారాయణ స్వామి గుడికి దగ్గరలో గల షేక్ బాబు కూల్ డ్రింక్స్ షాప్ వారు తేదీ 22.07.2025 న వారి కూతురి వద్దకు అస్సాం వెల్లుతూ, వారి ఇంటికి తాళాలు వేసి వెళ్ళినట్లు, తరువాత తేదీ 04.08.2025 న బాధితుడి బావమరిది ఈకేసులో పిర్యాది షేక్ కాశీంషా ఇంటిని తెరిచి చూసినప్పుడు, ఇంటిలో గుర్తు తెలియని దొంగలు బంగారు, వెండి వస్తువులు, డ్రోన్ కెమెరా మరియు మొబైలు ఫోన్ లను దొంగిలించబడినట్లు గమనించి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. ఈ కేసును ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు.,ఆదేశాల మేరకు మార్కాపురం డి.ఎస్.పి పర్యవేక్షణలో మార్కాపురం సిఐ మరియు వారి సిబ్బంది బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించటం జరిగింది. ఈ కేసుకు సంబంధించి అన్ని కోణాలలో దర్యాప్తు చేసి టెక్నికల్, నాన్ టెక్నికల్ ఆధారాలతో అనుమానిత ముద్దాయి కదలికల పై నిఘా ఉంచుతూ, తేది 27.10.2025 న మధ్యాహ్నం 15:15 గంటలకు మార్కాపుర%శీ% టౌన్ శివార్లలోని, ఎస్టేట్ %% జంక్షన్ వద్ద ముద్దాయి మరొక దొంగతనం చేయడానికి, తాను దొంగిలించిన మిగిలిన ఆభరణాలను అమ్ముకోవడానికి వెళుతూ ఉండగా, రాబడిన సమాచారం మేరకు మార్కాపురం , మార్కాపురం టౌన్ %ూ×% మరియు వారి సిబ్బంధి ముద్దాయిని పట్టుకొని అరెస్ట్ చేసి అతని వద్ద ఉన్న బంగారు, వెండి ఆబరణాలు మరియు ఒక డ్రోన్ కెమెరా, ఒక ఫోను స్వాదీన పరుచుకొనినారు. ముద్దాయి దొంగతనం చేసిన మిగిలిన బంగారు ఆభరణాలను మార్కాపురం లోని మరియ గిద్దలూరు నందు తాకట్టు పెట్టి, ఆ వచ్చిన డబ్బులతో తన చెడు వ్యసనాల కోసం, బెట్టింగ్ కోసం డబ్బులను ఖర్చు చేసినాడని తెలిపినాడు. మార్కాపురం సిఐ సుబ్బారావు వారి సిబ్బంది తో కలసి సదరు ఫైనాన్స్ సంస్థలలో తాకట్టు పెట్టిన బంగారు వస్తువులను కేసు దర్యాప్తు నిమిత్తం స్వాదీన పర్చుకోబడినవి. స్వాదీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ. 30,00,000/- గా ఉన్నది. తదుపరి ఈ కేసులో ముద్దాయిని గౌరవ కోర్టు వారి ఎదుట రిమాండ్ నిమిత్తం హాజరు పర్చవలసి ఉన్నది.

అభినందన: ఈకేసులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన మార్కాపురం నాగరాజు, మార్కాపురం %జ×,్రా%.సుబ్బారావు, మార్కాపురం టౌన్ %ూ×% ,. సైదు బాబు, మార్కాపురం రూరల్ %ూ×,్రా%.అంకమరావు పోలీస్ సిబ్బంది %ఎజ-1307, ,్రాజ%-2417-2363, వెంకటేశ్వర్లు, -2601 . ,పిసి 3927 పి.లక్ష్మి రెడ్డిలను జిల్లా %ఖ్రా% వి. హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.





**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుఫాను ప్రభావంతో ఆకలితో అలమటిస్తున్న ఇరువురు హెచ్ఐవి ఎయిడ్స్ బాధిత మహిళలకు రాత్రి సమయంలో వారి గృహాలకు వెళ్లి నిత్యవసర సరుకులు అందించి ఆదుకున్న హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టి ఐ మొంథా తుపాను తీవ్ర ప్రభావాతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నది మండలంలోని ఓ గ్రామంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్న ఇరువురు నిరుపేద మహిళలు వారికి నిత్యవసర సరుకులు లేక ఎవరు ఆదరించే వాళ్ళు లేక ఉదయం నుండి ఎటువంటి ఆహారని కూడా సమకూర్చుకోలేక చిన్న పూరి గుడిసెల్లో జీవనము గడుపుతున్న హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల ఆవేదన హెల్ప్ స్వచ్ఛంద టి.ఐ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్ దృష్టికి రాగానే వెంటనే స్పందించిన హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా వారికి నిత్యవసర సరుకులును హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఔట్ రిచ్ వర్కర్ ఎం. మల్లేశ్వరి ద్వారా రాత్రి వారి గృహాలకు వెళ్లి నిత్యవసర సరుకులు అందించడం జరిగినది బాధితులు అయినవారు తోపుటోలు బాధితులు తెలియజేసినారు మమ్ములను పట్టించుకోకపోయినా మీరుకష్టకాలంలో ఆకలితో ఉన్న మా ఆకలి తీర్చిన మీకు కృతజ్ఞతలుతెలియజేస్తామని బాధితులు తెలియజేసినారు ....

## మార్కాపురం పురపాలక సంఘ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**నమస్తే హైదరాబాద్ :** మొంత తుఫాన్ వల్ల వచ్చు విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాము కమిషనర్ %ణూూ% నారాయణరావు

మార్కాపురం పురపాలక సంఘ పరిధిలో మొంథా తుఫాన్ పై అధికార యంత్రాంగం అప్రమత్తమైందని మొంత తుఫాన్ విపత్కర పరిస్థితులను ఎదుర్కునేందుకు పురపాల సంఘ కార్యాలయంలో సెల్ నెం: 1) 9966339599 2) 8074009441 3) 9966622515 లతో కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని చెరువు కట్ట, అలుగు మరియు గుండ్లకమ్మపరివాహక ప్రాంత ప్రజలను కూడా అప్రమత్తం చేసామని అలాగే తుఫాన్ ప్రభావిత దృష్ట్యా ఉద్యోగస్తులకు సెలవులు కూడా రద్దు చేసి అందరు అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని కమిషనర్ %ణూూ% నారాయణరావు , తెలియజేశారు.

# తుఫాన్ సహాయ చర్యలలో టిడిపి నేతలు

**నమస్తే హైదరాబాద్ :** కందుకూరు పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు,తదితర టిడిపి నేతలు మంగళవార%శీ% పర్యటించారు.టి.ఆర్.ఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లి ప్రభుత్వం బాధితులకు ఏర్పాటు చేసిన సహాయ కార్యక్రమాలను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారని, మున్సిపల్ అధికారులు, వైద్యసిబ్బంది, పార్టీ నాయకులు అందుబాటులో ఉండి తమకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసుకుంటున్నారని బాధితులు సంతోషం వ్యక్తంచేశారు.చిన్న పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లను, పాలు పంపిణీ చేశారు. మునిసిపల్, రెవిన్యూ, పోలీసు, వైద్య సిబ్బందితో మాట్లాడారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పట్టణ ప్రజలకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ అధికారులకు ఆదేశాలిస్తున్నారని నాయకులు తెలిపారు.మీకు ఎప్పుడు సహాయం కావాలన్న తమకు తెలియచేస్తే వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉన్నామని టీడీపీ నాయకులు తెలియజేశారు. పట్టణంలోని గుర్రం వారి పాలెం శారదా నిలయం ఎంపీపీ స్కూల్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్టీలను



పరామర్శించి, వారికి ఆహారాన్ని అందజేశారు. పట్టణంలోని 1వ వార్డు జనార్ధన కాలనీ, పుట్ట ఏరియాలో పార్టీ నాయకులు పరిశీలించి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకి అవసరమైన భోజనం మంచినీటిని అందిస్తున్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవసరమైతేనే ఇంట్లోంచి బయటికి రావాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రజలకు సూచించారు.

# నేలకూలిన భారీ వృక్షం

**నమస్తే హైదరాబాద్ :** , మండలంలో నీ పెద్దపవని, కావలి మధ్య నిలిచిన రాకపోకలు

లింగసముద్రం

వెంతా తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పెద్దపవని గ్రామంలో కొద్దిసేపటి క్రితం ఏళ్ల తరబడి నాటి వేపచెట్టు బస్టాండ్ సమీపంలో మంగళవారం కుప్ప కూలింది. దీంతో కావలి పెద్ద పవనీ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.



# గుడ్ న్యూస్.. ఆ ఉద్యోగులని విధుల్లోకి తీసుకోవాలి.. సుప్రీం ఆదేశం



**నమస్తే హైదరాబాద్ :** 1200 మంది మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు (పురుష) కు సుప్రీంకోర్టు శుభవార్త తెలిపింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియమించిన మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లని విధుల్లోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇవాళ(మంగళవారం) మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఎన్వీ అంజారియాల ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే, 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కారుణ్య కారణాలతో తిరిగి నియమించిన 1,200 మంది నియామకాలపై స్పష్టత ఇచ్చింది సుప్రీంకోర్టు. 2013లో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేసింది. అయితే, హైకోర్టు నిర్ణయంపై సుప్రీంకోర్టులో సవాల్ చేశారు మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు. 2002 అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అర్హత ప్రమాణాలు ఖరారు చేసి... నోటిఫికేషన్ జారీ చేయగా... దాన్ని పలువురు అభ్యర్థులు హైకోర్టు, సుప్రీంకోర్టులో అప్పుడు సవాల్ చేశారు. పదోతరగతితో పాటు.. డిప్లొమో ఉన్న వారు అర్హులుగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించింది. ఇంటర్మీడియట్ అర్హతతో అపాయింట్ అయిన సుమారు 1200 మంది సీనియారిటీ జాబితా ఆధారంగా కోర్టు ఉత్తర్వులతో ప్రభుత్వం టెర్మినేట్ చేసింది. వీరికి న్యాయం చేయడం కోసం మానవతా ధృక్పథంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2013లో జీఓ నెంబర్ 1207ని తీసుకువచ్చింది. 1200 మంది కారుణ్య నియామకాలని నిబంధనల ద్వారా విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.2013లో తీసుకువచ్చిన జీఓను పలువురు అభ్యర్థులు హైకోర్టులో సవాల్ చేశారు. విచారణ అనంతరం గత ఏడాది నవంబర్‌లో ఏపీ ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టు తప్పుపడుతూ జీవోని కొట్టివేసింది. ఈ విషయంపై అర్హులైన అభ్యర్థులు సుప్రీంకోర్టుని ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని విన్నవించారు. మానవతా దృక్పథంతో తీసుకువచ్చిన జీవోని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని సుప్రీంకోర్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. 1200 మందిలో ఏపీలో ఉన్న వారందరినీ విధుల్లోకి తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు చెప్పింది. ఇరువురి వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు విచారణ ముగించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ఈరోజు తుది ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర విభజనకు ముందు జరిగిన నియమకాల ప్రక్రియ కాబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఉత్తర్వులు అమలు చేయాలని జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఎన్వీ అంజారియాల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

## దర్గాహొన్నూరులో నిరుపయోగంగా ఉన్న పీహెచసీ భవనం




**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని దర్గాహొన్నూరులో రూ. రెండు కోట్లతో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని రెండేళ్ల కిత్రం నిర్మించారు. నేటికీ దాన్ని నియోగించకుండా అధికారులు తాళమేసి ఉంచారు. ఆరోగ్యశాఖ అధికారులు పరికరాలు రాలేదంటూ భవనాన్ని తెరవకుండా అలాగే వదిలేశారు. వైద్య సిబ్బంది విలేజ్ క్లీనిక్‌లో ఇరుకు గదుల్లోనే వైద్యం అందిస్తున్నారు. అందులో సరైన సౌకర్యాలు లేకపోవడంతో రోగులు బళ్లా రి, రూపనగుడి, ఉరవకొండ ప్రాంతలకు పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆ ఆసుపత్రి భవనం ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి గొట్టిపాటి రవికుమార్

**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుపాను ని ఎదుర్కొనేందుకు అధికారులందరూ 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. ఇవాళ(మంగళవారం) భీమవరం కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ సమీక్షా సమావేశం నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఏ ఒక్క ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపాను అనంతరం పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మంత్రి గొట్టిపాటి రవి కుమార్. మరోవైపు.. పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఇవాళ(మంగళవారం) పర్యటించారు. పశ్చిమగోదావరి జిల్లాలో పునరావాస కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.



# సినిమా



## జీవితంలో మర్చిపోలేను.. అనుష్క శెట్టి..

అనుష్క శెట్టి.. భారతీయ సినిమా ప్రపంచంలో ఈ పేరు తెలియనివారుండరు. నాలుగు పదుల వయసులోనూ ఏమాత్రం తరగని అందంతో మతిపోగొట్టేస్తుంది. నాగార్జున సరసన సూపర్ సినిమాతో తెలుగు సినీరంగంలోకి అడుగుపెట్టిన ఆమె.. ఆ తర్వాత అరుంధతి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో ఆమె పేరు మారుమోగింది. ఈ సినిమాతో ఇండస్ట్రీలో అనుష్క క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. తెలుగులో స్టార్ హీరోస్ సరసన వరుస అవకాశాలు అందుకుంటూ తనకంటూ పరత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. నాగార్జున, ప్రభాస్, గోపిచంద్, రవితేజ వంటి స్టార్ హీరోలతో కలిసి అనేక హిట్స్ ఖాతాలో వేసుకుంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోలతోపాటు తనకంటూ స్టార్ సేటస్ సొంతం చేసుకుంది. తెలుగులో ప్రభాస్, అనుష్క జోడికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందన్న సంగతి తెలిసిందే. వీరిద్దరి కాంబోలో వచ్చిన మిర్చి, బాహుబలి సినిమాలు బాక్సాఫీస్ వద్ద రికార్డ్స్ క్రియేట్ చేశాయి.ముఖ్యంగా బాహుబలి సినిమాతో పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో వరుస అవకాశాలు వస్తాయని అనుకున్నారు. కానీ అలా జరగలేదు. బాహుబలి 1, 2 తర్వాత ఉన్నట్లుండి సైలెంట్ అయ్యింది. ఎప్పుడో ఒక సినిమాతో అడియన్స్ ముందుకు వస్తుంది. ఇటీవలే ఘాటి చిత్రంతో థియేటర్లలో సందడి చేసింది. డైరెక్టర్ క్రిష్ తెరకెక్కించిన ఈ లేడీ ఓరియెంటెడ్ మూవీ అనుకున్నంతగా ఆకట్టుకోలేకపోయింది. కానీ ఎప్పటిలాగే యాక్షన్ క్వీన్ గా అదరగొట్టేసింది అనుష్క. ప్రస్తుతం అనుష్క వయసు 40 సంవత్సరాలు. ఇప్పటికీ పెళ్లి మాట ఎత్తకుండా సింగిల్ గా ఉంటుంది.ఇదిలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో అనుష్క చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో మరోసారి వైరలవుతున్నాయి. తనకు ఓ వ్యక్తి ధైర్యం చేసి ఐ లవ్యూ చెప్పాడని.. అది కూడా తన చిన్నప్పుడు జరిగిందని చెప్పుకొచ్చింది. ఆరో తరగతిలోనే తనకు మొదటిసారి లవ్ ప్రపోజల్ వచ్చిందని తెలిపింది. ఆరో తరగతిలోనే ఓ అబ్బాయి వచ్చి తనంటే ఎంత ఇష్టమో చెప్పాడని.. ఇప్పటికీ ఆ లవ్ ప్రపోజల్ ఓ అందమైన జ్ఞాపకంలా మిగిలిపోయిందని తెలిపింది. ఇప్పుడు అనుష్క చేసిన కామెంట్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.





## ఇందులో ఏమేం తినాలంటే..

లాంజెవిటీ అంటే 'దీర్ఘాయువు' అని అర్థం. అంటే ఈ డైట్.. ఎక్కువకాలం జీవించడం కోసం డిజైన్ చేశారన్న మాట. అయితే ఈ డైట్ ప్రత్యేకంగా వయసుపై బడిన వాళ్ల కోసం రూపొందించినట్టు వాల్టర్ లాంగో చెప్తున్నాడు. ఈ డైట్ లో ఎక్కువ ఆకుకూరలు, తక్కువ ప్రొటీన్స్, ఉపవాసం.. అనే మూడు ముఖ్యమైన రూల్స్ ఉంటాయి. ఈ డైట్ శరీరం ఏజింగ్ ప్రాసెస్‌ను స్లో చేసి ఎక్కువకాలం జీవించేలా చేస్తుందట. ఇంతకీ ఈ డైట్ లో ఏమేం తినాలంటే..రూల్స్ ఇవే..

ఈ డైట్ లో ఆకుకూరలు, ఫ్రూట్స్, బీన్స్, నట్స్, ఆలివ్ నూనె, సీ ఫుడ్ లాంటివి తినాలి. మాంసం, పాల ఉత్పత్తులు చాలా తక్కువగా తీసుకోవాలి. అలాగే ఫ్యాట్స్, షుగర్స్‌ను తీసుకోకూడదు. ఈ డైట్‌లో బరువుని బట్టి ప్రొటీన్లు తీసుకోవాలి. ఒక రోజులో ఒక కిలో బరువుకు 0.68 నుంచి 0.80 గ్రాముల కంటే ఎక్కువ ప్రొటీన్ తీసుకోకూడదు. ఉదాహరణకు ఒక వ్యక్తి 60 కిలోల బరువుంటే.. రోజుకు 40.8 నుంచి 48 గ్రాములకు మించి ప్రొటీన్లు తీసుకోకూడదు. ఈ డైట్‌లో మరో రూల్ ఏంటంటే.. ఆహారాన్ని విడతల వారీగా తీసుకోవాలి. రోజులో తీసుకునే మొత్తం ఆహారాన్ని కేవలం 12 గంటల్లోనే తినాలి. ఉదాహరణకు ఉదయం 7 గంటలకు మొదటి మీల్ తీసుకుంటే సాయంత్రం 7 గంటల లోపు రెండు లేదా మూడవ మీల్ తినేయాలి. అలా 12 గంటల్లోపు తినేలా ప్లాన్ చేసుకోవాలి. మిగతా టైం అంతా ఉపవాసం ఉండాలి.

ఈ సమస్యలు ఉండవు

ఇకపోతే ఈ డైట్ లో భోజనానికి నిద్రకు మధ్య కనీసం నాలుగు గంటల గ్యాప్ ఉండాలి. అలాగే వారంలో రెండు రోజులు మాత్రం రెండు వేల కంటే తక్కువ క్యాలరీలుండే ఆహారాన్ని తీసుకోవాలి. ఈ డైట్‌లో ఉడికించిన, గ్రిల్ చేసిన ఆహారాన్ని కూడా తీసుకోవచ్చు. బేకింగ్ ఫుడ్స్, వేగించిన ఫుడ్ తినకూడదు. విటమిన్, మినరల్ సప్లిమెంట్లు లేదా ఇతర మందులు వాడుతున్నవాళ్లు వాటిని కంటిన్యూ చేయొచ్చు. ఈ డైట్‌ను పాటించడం వల్ల రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. టైప్2 డయాబెటిస్, ఒబెసిటీ, గుండె సమస్యల ప్రమాదం తగ్గుతుంది. ఇవన్నీ ఎక్కువ కాలం జీవించేందుకు సాయం చేస్తాయని లాంగో చెప్తున్నారు.

నోట్: ఇందులో అందించిన సమాచారం, పరిష్కారాలు కేవలం సాధారణ అవగాహన కోసం మాత్రమే. మేము వాటిని నిర్ధారించడం లేదు. వాటిని అనుసరించే ముందు దయచేసి ఆరోగ్య నిపుణుడిని సంప్రదించండి.



## ఆరోగ్య సిరి ఉసిరి..!

ఉసిరి%ొ% ఆరోగ్య సిరి.. ఇది మనిషికి ప్రకృతి ప్రసాదించిన అమృతం..! దీనికి చాలా లక్షణాలు ఉన్నాయి. అందుంకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు ఆయుర్వేదంలో దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఆమ్లా జ్యూస్ తాగడం వల్ల మొత్తం శరీరానికి ప్రయోజనం చేకూరుతుంది. ఇది ఖచ్చితంగా మీ దినచర్యలో చేర్చుకోవాలి. ఇందులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి. మారుతున్న సీజన్లలో ముఖ్యంగా వర్షాకాలం, శీతాకాలంలో దీనిని తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు నుండి ఉపశమనం లభిస్తుంది.

శీతాకాలంలో ఆమ్లా జ్యూస్ తాగవచ్చా?:

శీతాకాలంలో కూడా మీరు ఆమ్లా జ్యూస్ తాగవచ్చు. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇది కాలానుగుణ వ్యాధులను నివారించడానికి, శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి కాపాడుతుందిఉసిరి కాయ జ్యూస్ జ్యూస్ ఎప్పుడు, ఎలా తీసుకోవాలి?:

మారుతున్న సీజన్లలో మీరు ఉదయం ఖాళీ కడుపుతో లేదా వ్యాయామం తర్వాత దీనిని తీసుకోవచ్చు. తొలుత మీరు కేవలం 20-30 %ఎశ్రీ% మోతాదులో ఉసిరి జ్యూ తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. మీకు రుచి నచ్చకపోతే, అందులో మరిన్ని నీళ్లు కలిపి తాగొచ్చు. రుచి చాలా పుల్లగా ఉంటే కొద్దిగా తేనె లేదా చిటికెడు నల్ల ఉప్పును కలుపుకోవచ్చు. ముందుగా ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఆమ్లా జ్యూస్ ఆ తరువాత మీకు కావాల్సిన రుచిని యాడ్ చేసుకోవచ్చు.

ఆమ్లా జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు:

ఉసిరి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. ఇది క్లోమమును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. శరీరం నుండి విషాన్ని తొలగిస్తుంది. ఉసిరి రసంలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు జుట్టును బలంగా, మందంగా, మెరిసేలా చేస్తాయి. ఇది ముడతలను తగ్గిస్తుంది. ఇది మలబద్ధకం, ఆమ్లత్వం, వాయువు వంటి కడుపు సమస్యలను తొలగిస్తుంది. ఇది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.

ఆమ్లా జ్యూస్ ఎక్కువగా తాగడం వల్ల కలిగే నష్టాలు:

మారుతున్న రుతువులలో అధికంగా ఆమ్లా రసం తాగడం వల్ల ప్రతికూల ప్రభావాలు కూడా ఉంటాయి. పరిమాణాన్ని జాగ్రత్తగా చూసుకోండి. అధికంగా ఆమ్లా రసం తాగడం వల్ల ఆమ్లత్వం, గుండెల్లో మంట వస్తుంది. వాణిజ్యపరంగా లభించే రసం కాకుండా తాజాగా ఇంట్లో తయారుచేసిన రసం తాగండి. ఎందుకంటే ఇందులో ప్రిజర్వేటివ్‌లు ఉండవు.

## పెంపుడు జంతువులకూ స్పెషల్ మీల్స్

విరాట్ కోహ్లీ ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన క్రికెటర్లలో ఒకడు, క్రికెట్‌తో పాటు, అతను రెస్టారెంట్ వ్యాపారంలో కూడా పాల్గొంటాడు. అతను వన్8 కమ్యూన్‌ను కలిగి ఉన్నాడు. దీనికి దేశవ్యాప్తంగా అనేక రెస్టారెంట్లు ఉన్నాయి. అలాంటి ఒక రెస్టారెంట్ ముంబైలోని జుహులో ఉంది. అక్కడ మీరు రోటీ, బియ్యం ధర తెలుసుకుంటే ఆశ్చర్యపోతారు.జుహులోని శివాజీ నగర్‌లో ఉన్న వన్8 కమ్యూన్, శాఖాహారం, మాంసాహారం రెండింటినీ అందిస్తుంది. కానీ, ఈ రెస్టారెంట్‌లోని వంటకాల ధరలు ఎవరినైనా ఆశ్చర్యపరుస్తాయి.విరాట్ కోహ్లీ రెస్టారెంట్‌లో తందూరీ రోటీ ధర రూ. 118 అని తెలిస్తే మీరు ఆశ్చర్యపోవచ్చు. స్టీమ్డ్ రైస్ ప్లేట్ ధర రూ. 318గా ఉంది.ఈ రెస్టారెంట్‌లో పెంపుడు జంతువుల కోసం ప్రత్యేక మెనూ కూడా ఉంది. ఇది పన్నులు మినహాయించి రూ. 818 వరకు ధరకు నాలుగు వంటకాలను అందిస్తుంది.ఈ విరాట్ కోహ్లీ రెస్టారెంట్‌లో డిజర్ట్‌ల ధర రూ. 918 వరకు ఉంటుంది.



## 8 ఏళ్ల హిస్టరీ రిపీట్ చేసేనా?

ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025 చివరి దశలో ఉంది. ఈ టోర్నమెంట్ రెండవ సెమీ-ఫైనల్ అక్టోబర్ 30, గురువారం భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతుంది. రెండు జట్లు డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో తలపడనున్నాయి. ఈ మ్యాచ్ భారత జట్టుకు చాలా కీలకం, ఫైనల్‌కు చేరుకోవడానికి బలమైన అవకాశం ఉంది. అయితే, ఈ ఎడిషన్‌లో ఆస్ట్రేలియా జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకపోవడమే వారికి అతిపెద్ద సవాలు. కాబట్టి, ఫైనల్‌కు చేరుకోవడానికి టీం ఇండియా ఊహించిన దానికంటే మెరుగ్గా రాణించాల్సి ఉంటుంది.భారత జట్టు తన 8 ఏళ్ల చరిత్రను రిపీట్ చేయాల్సిందే..

ఐసీసీ మహిళల ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా జట్టు ఎప్పుడూ ఆధిపత్యం చెలాయించింది. ఈ టోర్నమెంట్‌ను అత్యధిక సార్లు గెలిచిన జట్టుగా, ఈసారి కూడా బలమైన పోటీదారుగా మైదానంలోకి అడుగుపెడుతున్నారు. ఇంకా, గత ఎనిమిది సంవత్సరాలలో ఆస్ట్రేలియా ఒక్క ప్రపంచ కప్ మ్యాచ్‌ను కూడా కోల్పోలేదు. అందువల్ల, ఈ మ్యాచ్ టీమిండియాకు అంత సులభం కాదు. అయితే, మహిళల ప్రపంచ కప్‌లో ఎవరైనా ఆస్ట్రేలియాను ఓడించగలిగితే , అది టీమ్ ఇండియా మాత్రమే. నిజానికి, ఈ టోర్నమెంట్‌లో ఆస్ట్రేలియా చివరి ఓటమి భారతదేశంపై జరిగింది.

2017 మహిళల ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియాకు టీమిండియా పెద్ద దెబ్బ తగిలింది. నిజానికి, ఆ ఎడిషన్ సెమీఫైనల్లో రెండు జట్లు తలపడ్డాయి. భారత్, ఆస్ట్రేలియాను ఓడించి టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు 42 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. ప్రతిస్పందనగా, ఆస్ట్రేలియా 245 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ 171 పరుగులతో అజేయంగా నిలిచింది .రెండు జట్ల మధ్య హెడ్ టు హెడ్ రికార్డులు..

మహిళల ప్రపంచ కప్‌లో భారత్‌పై ఆస్ట్రేలియాదే పైచేయి. ఈ రెండు జట్లు ఇప్పటివరకు 14 మ్యాచ్‌లు ఆడగా, ఆస్ట్రేలియా 11 మ్యాచ్‌లు గెలిచింది. ఇంతలో, టీమిండియా కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే గెలవగలిగింది. ఈసారి, లీగ్ దశలో ఆస్ట్రేలియా భారత్‌ను మూడు వికెట్ల తేడాతో ఓడించింది. 330 పరుగులు చేసినప్పటికీ, భారత్ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో విఫలమైంది. అందువల్ల, సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాదే పైచేయి అని తెలుస్తోంది. కానీ, టీమిండియా తన సొంత మైదానంలో ఆడుతూ తిరిగి దెబ్బ కొట్టగలదు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..